క్లుప్తంగా

ఉపాధి హామీ పనుల తనిఖీ

కొత్తూరు: మండల పరిధిలోని ఏనుగుమడుగు తండాలో 2023–24వ సంవత్సరంలో చేపట్టిన ఉపాధిహామీ పనులకు సంబంధించి తనిఖీ నిర్వహించారు. ఈ పనుల్లో అవకతవకలు జరిగినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో చేసిన పనుల తనిఖీ కోసం శుక్రవారం అధికారులు తండాలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పనులకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. స్థానికంగా లేని వారికి సైతం కూలి ఇచ్చినట్లు అధికారులు గుర్తించారని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై తనిఖీ బృందం అధికారి (డీఆర్‌పీ) ఏకలక్ష్మిని వివరణ కోరగా పూర్తి వివరాలు ఈ నెల 17న ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించే సభలో వెల్లడిస్తామని పేర్కొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొందుర్గు: ఫ్రెండ్స్ యూత్ అసోషియేషన్ జనవరి 11న నిర్వహించనున్న 18వ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌కు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడలకు కొందుర్గు మండలం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. క్రీడాకారుల సౌకర్యం కోసం కొందుర్గులో రూ. 50 కోట్లతో మినీస్టేడియం ఏర్పాటు చేస్తున్నామన్నారు. వచ్చే ఏడాది స్టేడియం అందుబాటులోకి రావచ్చన్నారు. ఈ ఏడాది నిర్వాహకులు టోర్నమెంట్‌ను శాంతియుత వాతావరణంలో కొనసాగించి, విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం రెడ్డి, కావలి యాదయ్య, రామయ్య గౌడ్, మల్లేష్ గౌడ్, కావలి రాజు, నరేందర్, ప్రవీణ్, నిరంజన్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



పీఆర్‌టీయూటీఎస్ నాయకులతో మాణిక్యం

శంకర్‌పల్లి: సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ వద్ద ఉద్యోగులు ధర్నా చేశారు. శుక్రవారం కలెక్టరేట్ వద్ద పీఆర్‌టీయూటీఎస్ శంకర్‌పల్లి మండలాధ్యక్షుడు మాణిక్యం వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని, జీవిత భీమా, ఆరోగ్య భద్రత, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, ప్రభాకర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక మానసికోల్లాసం

చేవెళ్ల ఏసీపీ కిషన్



క్రీడలను ప్రారంభిస్తున్న చేవెళ్ల ఏసీపీ కిషన్

చేవెళ్ల: క్రీడలతో శారీరక మానసికోల్లాసం కలుగుతుందని చేవెళ్ల ఏసీపీ కిషన్ పేర్కొన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని సాగర్ గ్రూప్ కళాశాలలో 'ఖేలో 2.0' ఇంటర్ స్పోర్ట్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, గెలిచే వరకు పోరాడాలని స్పష్టం చేశారు. విద్యార్థుల కోసం కళాశాల యాజమాన్యం ఇలాంటి పోటీలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్, కళాశాల డైరెక్టర్ కేవీ రాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కనీస కూలి ఇవ్వాలి

షాబాద్: పత్తి కూలీలకు కనీస కూలి ఇవ్వాలని, పత్తి ఏరేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని వెల్స్‌పన్ ఫౌండేషన్ వెల్ కృషి బెటర్ కాటన్ మేనేజర్ పవన్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం గొల్లూర్‌గూడ, లక్ష్మరావుగూడ గ్రామాల్లో పత్తి రైతులకు, రైతు కూలీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పత్తి కూలీలకు కనీస వేతనాలు, బాల కార్మికులపై అవగాహన, పత్తి ఏరేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఓంనాథ్, వెల్‌కృషి సిబ్బంది జోత్స్న, మానస, శ్వేత, హర్షవర్ధన్, లీడ్ రైతులు ఎల్లయ్య పాల్గొన్నారు.

రోడ్డంతా గుంతలమయం

- ప్రతి పాదనలకే నర్సప్పగూడ రహదారి
- ఇబ్బందుల్లో గ్రామస్తులు, వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

నందిగామ: అది మండల కేంద్రానికి సమీపంలో ఉంది. ఇక్కడి నుంచి ఆయా గ్రామాలకు చెందిన వాహనదారులు, స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షానికి గుంతలమయంగా మారింది. దీంతో ఈ దారి గుండా ప్రయాణిస్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని పట్టించుకునే అధికారులు కరువయ్యారు. నందిగామ నుంచి అంతిరెడ్డిగూడ, నర్సప్పగూడ నుంచి చేగూరు వెళ్లే వరకు గుంతల మయంగా మారింది. ఇటీవల కురిసిన వర్షానికి రోడ్డు చెరువు, కుంటలను తలపిస్తోంది. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మరమ్మతులు చేయాలని ఉన్న రోడ్డును తవ్వేశారు. కొంత మేరకు సీసీ రోడ్డును వేసి, మరి కొంత మేర కంకర పరిచి వదిలేశారు.

రోడ్డు పనులకు ప్రతిపాదనలు

నందిగామ నుంచి నర్సప్పగూడ మీదుగా చేగూరు



గుంతలమయంగా నర్సప్పగూడ రోడ్డు

వరకు సుమారు 7 కిలో మీటర్ల మేర పంచాయతీ రాజ్ రోడ్డును ఆర్‌అండ్‌బీలోకి మార్చి, రెండువరుసల రహదారిగా వేసేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శ్రీకారం చుట్టారు. దీంతో రోడ్డును పీఆర్ నుంచి ఆర్‌అండ్‌బీలోకి మార్చేందుకు జిల్లా పరిషత్‌లో తీర్మాణం సైతం చేశారు. రెండు వరుసల రహదారిని నిర్మించేందుకు రూ.16.75 కోట్లు అంచనా వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు సైతం పంపారు. దీంతో ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాకపోవడంతో రోడ్డు పనులు ముందుకుసాగడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపాదనలు పంపి సుమారు 6 నెలలు గడుస్తున్నా పట్టించుకునే అధికారులు లేరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చినుకు పడితే చిత్తడే

రోడ్డును తవ్వి కంకర పరిచి అర్ధంతరంగా వదిలేయడంతో కంకర తేలిపోయి గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల కురిసిన చినుకులకు చిత్తడిగా మారింది. ఆ గుంతల్లో నీరు చేరి కుంటలను తలపిస్తోంది. దీంతో ఆ రోడ్డుమీదుగా వాహనదారులు ప్రయాణించాలంటే జంకుతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించాలని కోరుతున్నారు.

త్వరగా పనులు చేయించాలి



రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. రోడ్డుపై ఉన్న గుంతల్లో నీరు చేరి కుంటలను తలపిస్తోంది. ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టాలి.

– జంగిలి కుమార్, నర్సప్పగూడ

ప్రతిపాదనలు పంపాం

నందిగామ పాత జాతీయ రహదారి నుంచి అంతిరెడ్డిగూడ, నర్సప్పగూడ మీదుగా చేగూరు వరకు సుమారు 7 కిలో మీటర్ల మేర రెండు వరసల రహదారిని నిర్మించేందుకు రూ.16.75 కోట్ల వ్యయంతో ప్రతిపాదనలు పంపాం. అంతే కాకుండా ఆ రోడ్డు పంచాయతీ రాజ్ శాఖ నుంచి ఆర్‌అండ్‌బీకి మార్చేందుకు జెడ్పీలో తీర్మాణం సైతం చేశారు. వీలైనంత వరకు త్వరగా నిధులు మంజూరవుతాయి. వెంటనే పనులు ప్రారంభిస్తాం.

– సందీప్, ఏఈ, ఆర్‌అండ్‌బీ, నందిగామ

కార్యకర్తలకు అండగా ఉంటా

చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌చార్జి పామెన భీంభరత్

షాబాద్: కష్టాల్లో ఉన్న ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌చార్జి పామెన భీంభరత్ పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడ గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి వచ్చిన షాబాద్ సహకార సంఘం చైర్మన్ మద్దూరు మల్లేశ్‌ను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 50వేల నగదు అందజేసినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆపదలో ఉన్న ప్రతీ ఒక్కరిని తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పామెన నర్సింహులు, మంగలి చెన్నయ్య, డీసీసీ జనరల్



మద్దూరు మల్లేశ్‌ను పరామర్శిస్తున్న పామెన భీంభరత్

సెక్రటరీ పామెన భార్గవరామ్, యూత్ అధ్యక్షుడు సురేందర్, మాజీ సర్పంచ్‌లు రవి, సత్యనారాయణ, బుచ్చయ్య, వెంకట్‌రెడ్డి, కృష్ణయ్య, నర్సింహులు, ప్రవీణ్, నరేందర్, బాబాయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

షాద్‌నగర్: సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించొచ్చని సీఐ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. చటాన్‌పల్లి గ్రామంలోని హనుమాన్ పోచమ్మ దేవాలయాలకు శుక్రవారం మాజీ కౌన్సిలర్ రాజేందర్‌రెడ్డి సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ దేవాలయానికి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించిన దాత రాజేందర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం సీఐ మాట్లాడారు. ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమన్నారు. నేరాలు, దొంగతనాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించేందుకు ఇవి సహకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొం



సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించిన రాజేందర్‌రెడ్డిని సత్కరిస్తున్న సీఐ విజయ్‌కుమార్

కళ్ల చెన్నయ్య, అర్జున్ లక్ష్మణ్, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి దాతల సహకారం అవసరం



వినయ్‌రెడ్డిని సన్మానిస్తున్న పాఠశాల హెచ్‌ఎం విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు

తాళ్లపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం విష్ణువర్ధన్‌రెడ్డి

షాబాద్: పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అవసరమని తాళ్లపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాళ్లపల్లి ఉన్నత పాఠశాలకు ఏట్ల ఎర్రవల్లి గ్రామానికి చెందిన పూర్వపు విద్యార్థి పీసరి వినయ్‌రెడ్డి మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించడానికి సహకరించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడారు. దాతలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు. పేద విద్యార్థులకు దాతలు సహకరిస్తే వారు మరింత ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. అనంతరం పూర్వవిద్యార్థి వినయ్‌రెడ్డి మాట్లాడారు. తను సంపాదించిన దాంట్లో కొంత ప్రభుత్వ పాఠశాలలకు, పేద విద్యార్థులకు ఖర్చు చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్స్‌పన్ ఫౌండేషన్ మేనేజర్ భద్రయ్య, ఉపాధ్యాయులు సంఘమేశ్వర్‌రెడ్డి, కిరణ్మయి, నాగిరెడ్డి, గ్లోరీ, శోభారాణి, మొగ్గులయ్య, బాలకృష్ణ, సీతాబాయి, లలిత, మంజుల, గ్రామస్తులు తదతరులు పాల్గొన్నారు.

ఏకాగ్రతతో చదవాలి: హెచ్‌ఎం

విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకొని ఉన్నతస్థాయికి చేరాలని షాబాద్ ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, తాళ్లపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి, సర్దార్‌నగర్ ఉన్నత పాఠశాలలో వెల్స్‌పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులు సమయం వృథా చేయకుండా లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్స్‌పన్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, కెరీర్ గైడెన్స్ ట్రైనర్ మహేశ్‌కుమార్, వెల్స్‌పన్ ఫౌండేషన్ సీబీఐ మేనేజర్ పవన్‌కుమార్, శిరీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



వెంకటాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు

మొయినాబాద్: వెంకటాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998–99 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు శుక్రవారం మొయినాబాద్ మండలంలోని ఓ ఫాంహౌస్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఇరవై ఐదు సంవత్సరాల తరువాత మళ్లీ ఒక్కచోట కలిశారు. ఈ సందర్భంగా పాఠశాల రోజులను వారు గుర్తుచేసుకుని రోజంతా ఉత్సాహంగా గడిపారు. చదువుకునే రోజుల్లో చేసిన అల్లరి, చిలిపి చేష్టలు, మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రతీ ఒక్కరికి కంటి చూపు ముఖ్యం



విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

హిమాయత్‌నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు

మొయినాబాద్ రూరల్: మానవుని అన్ని అవయవాల్లో కెల్లా కంటి చూపు చాలా ముఖ్యమైందని హిమాయత్‌నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హిమాయత్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఆ గ్రామానికి చెందిన స్వచ్ఛంద సంస్థ సేవా నాయకుడు మాల ఐలేశ్ ఆధ్వర్యంలో ఐసీఐసీఐ లంబాడీ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు, కంటి అద్దాలు అందజేశారు. అనంతరం పలువురు విద్యార్థులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థులకు కంటి చూపు ప్రధానమైనదని ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు పేర్కొన్నారు. కంటి చూపు ఉంటేనే ప్రపంచాన్ని చూడొచ్చన్నారు. కాబట్టి ప్రతిఒక్కరూ కండ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. అనంతరం ఐసీఐసీఐ సంస్థ ప్రతినిధి మాట్లాడారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 2వ వారంలో దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శాంతి యువజన సంఘం మాజీ అధ్యక్షుడు మల్లేశ్ యాదవ్, బీఆర్‌ఎస్ మండల యువజన నాయకుడు కాశీదాస్‌చారి, పోదూరు ప్రవీణ్, గణేష్, కృష్ణ, షేక్ సనీర్, శ్రీశైలంగౌడ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భవన ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయండి

నందిగామ: హైదరాబాద్‌లోని కోకాపేట్‌లో శనివారం నిర్వహించనున్న దొడ్డి కొమురయ్య కురుమల ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవానికి మండలంలోని కురుమ కులస్థులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆ సంఘం మండల నాయకులు జంగిలి కుమార్, గోవిందుశేఖర్‌లు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా నందిగామలో శుక్రవారం వారు మాట్లాడారు. కోకాపేట్‌లో నూతనంగా నిర్మించిన దొడ్డి కొమురయ్య కురుమల ఆత్మగౌరవ భవనాన్ని శనివారం మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కురుమలు పెద్ద ఎత్తున హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

మొయినాబాద్ రూరల్: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని అజీజ్‌నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అరుణ్‌కుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అజీజ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 5వ తరగతి విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో అరుణ్‌కుమార్‌గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రాంచంద్రయ్య, సి మైపాల్‌రెడ్డి, రాజ్యలక్ష్మి, పి శ్రీదేవి, డి వెంకటేశ్వర్‌రెడ్డి, మౌనిక, యామిని తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



షాద్‌నగర్: పూజలో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి

షాద్‌నగర్: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని శివమారుతి గీతా మందిరంలో షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అయ్యప్ప భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ హాజరయ్యారు. అనంతరం నవీన్‌రెడ్డి మాట్లాడారు. అయ్యప్ప మాల ధరించిన భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో దీక్ష చేపడుతారన్నారు. భక్తితోనే ముక్తి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, నారాయణరెడ్డి, యుగేంధర్, నందీశ్వర్, శ్రీనివాస్‌గౌడ్, పిల్లి శేఖర్, మాధురి, నందకిషోర్, వెంకట్‌రాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్ రూరల్‌లో..

మొయినాబాద్ రూరల్: మండల పరిధిలోని బాకారంలో శుక్రవారం అయ్యప్ప ఇరుముళ్ల మహాపడి పూజా, అన్నదాన ప్రభువు ఎలిగని వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలిగని వెంకటేష్‌గౌడ్‌ను అయ్యప్ప స్వాములు ఘనంగా సన్మానించారు. అనంతరం మహేశ్‌గురుస్వామి ఇరుముళ్లు కట్టి, అయ్యప్ప స్వామికి నూతన వస్త్రాలు సమర్పించి 18 మెట్లపై కర్పూర హారతి వెలిగించారు. ఈ పూజలో కొత్తపల్లి కౌసల్యవీరారెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఎలిగని వెంకటేష్‌గౌడ్, కొత్తపల్లి తిరుపతిరెడ్డి, కొంతం నాగేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు.

ఆశ వర్కర్ల మండల కమిటీ నియామకం



నూతన మండల కమిటీ సభ్యులతో అల్లి దేవేందర్

శంకర్‌పల్లి: మండల ఆశా వర్కర్ల నూతన మండల కమిటీని శుక్రవారం శంకర్‌పల్లిలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అధ్యక్షతన నియమించారు. మండల అధ్యక్షురాలిగా నాగమణి, ప్రధాన కార్యదర్శిగా భవానీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీలో మొత్తం 23మంది సభ్యులుండగా వారందరినీ అభినందించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అల్లి దేవేందర్ మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆశాలకు రూ.18వేల జీతం చెల్లిస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పక్కాగా నిర్వహించాలి



చేవెళ్ల: శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీఓ హిమబిందు



షాద్‌నగర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మొయినాబాద్ రూరల్: మాట్లాడుతున్న సీఈవో కృష్ణారెడ్డి



శంకర్‌పల్లి: లబ్ధిదారుడి వివరాలు సేకరిస్తున్న మున్సిపల్ సిబ్బంది

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎంపీడీఓలు
- సర్వేయర్లకు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు

చేవెళ్ల: ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు పక్కాగా సేకరించాలని చేవెళ్ల ఎంపీడీఓ హిమబిందు అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు.

షాద్‌నగర్‌లో...

షాద్‌నగర్: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అధికారులు పక్కాగా నిర్వహించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడారు. పేద బడుగు బలహీన వర్గాల సొంతింటి కలను సాకారం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహిస్తుందన్నారు. సర్వే ప్రక్రియను పంచాయితీ కార్యదర్శులతో పాటు ఇందిరమ్మ కమిటీల సమక్షంలో నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ బన్సీలాల్, కృష్ణారెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, పురుషోత్తంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్ రూరల్‌లో..

మొయినాబాద్ రూరల్: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం సర్వే చేపడుతుందని జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సూచించిన టార్గెట్‌ను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ నెల 16 నుంచి సర్వే ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈ సప్తగిరి, మండల సూపరింటెండెంట్ రహమాన్, మండల ఐకేపీ అధికారి రవీందర్, కంప్యూటర్ ఆపరేటర్ రాఘవేందర్, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్, సంధ్యారాణి, తారాబాయి, రంజిత్ కుమార్, శివకుమార్, కవిత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో..

శంకర్‌పల్లి: మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్, వార్డు ఆఫీసర్లు, బిల్‌కలెక్టర్లు, సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడారు. లబ్ధిదారుల ఎంపికలో జాగ్రత్తలు వహించాలని, ఎక్కడ తప్పులు చేయొద్దని సూచించారు.

కొత్తూరులో..

కొత్తూరు: ప్రజా పాలనలో భాగంగా ఇళ్లకోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ప్రత్యేక యాప్‌లో నమోదైనట్లు ఎంపీడీఓ అరుంధతి తెలిపారు. శుక్రవారం ఆమె ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ ఏఈ ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్: ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు అధికారులు సిద్ధమవుతున్నట్లు షాబాద్ ఎంపీడీఓ అపర్ణ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కేశంపేట: ఇళ్ల సర్వేను పకడ్బందిగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి ఏడీఏ రాజరత్నం అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్వేయర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారత్నం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, ఎంపీఓ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.